# శ్మశానవాసి

[ఈ వ్యాసం కథారూపంలో నడిచిన గభీరభావప్రతిపాదకమైన వృత్తాంతకథనం. ఆంధ్ర వ్యాస రచయితల లోకమునకు ఈయువకవ్యాసకర్త అవతణం అతినవీనమైనది. ఐనా ఇతని రచనలు ఉత్కృష్ట భావపూరితాలయి పరిణితబుద్ధులకు గాని సుభోదకాలు కావు. నిదర్శనంగా ప్రస్తుత వ్యాస్ని చేకొనవచ్చు. రెండుమూడుసారులు చదివితేని ఇందలి కవిహృదయము తేటపడదు. తేటపడిన తర్వాత అపాతమనోహరాలయిన ఇందలి భావాలు చదువరులకు అత్యంతమైన ఆమోదాన్ని కూరుస్తాయి.

—సంపాదకుడు

రచయిత:

## 'భమిడిపాటి'

మిత్రుడు 'శ–' చెప్పాడు :

'ఏమండీ 'ర–!' మీలో ఏదో వ్ర ఆవేదన అగుబడ్తోంది ; ఈ హార్పు మీకర్థం గాకుండ వచ్చు నీ మిమ్ము అనుసరిస్తున్న మాకు రాల కష్టంగావుంది. మీకు మా లో కలిసి తిరగడమంటే పూర్వపు శక్తిపోయింది. హృదయం ఒంటరి నాన్ని కోరుతూన్నట్టుంది. ఎందు లా రాత్రుల్లు వృథాకాలయా న చేస్తారూ! ఉన్న ఆరోగ్యం డ సన్నగిల్లిపోతూంది. ఏదీ ర్వం మీనుదుటిపైనుండే తే స్సూ, కళ్ళలో కాంతిన్నూ? చెక్కిళ్లు పాలిపోయింత బాధని కనబరుస్తున్నాయో ఏసా? పూర్తిగా విశ్రాంతి తీసుడి! శాంతిమయ ప్రదేశాల్లో యాపనం చేయడం, ఆనందంగ వుండేందికి ప్రయత్నించడం, ఈడు ప్రపంచంతో సంబంధంవున్న ప్రయోజనం లేదు. ళ్ళయినా మిమ్మా బాధవదలటీడిస్తుంది లేకుంటే.'

నిజానికి 'శ'—ని నాకు అపరిమితగౌరవం. పొక్కడే నాహృదయాకాశాన్ని రేఖలు ప్రసరింపచేసే ప్రాతఃవిడు. అతడొక్కడే హృదయమున్న యువకుడు. కవి. భవిష్యత్తుకి కవి. అతవాక్యాల్లో కావ్యాలు, గద్యాల్లో పద్యాలు, మాటల్లో పాటలు వినవచ్చు. అతని రచనలు చదువుతూంటే అంతులేని ఆనందం అఘ్రాణిస్తున్నట్లుంటుంది.

'సంసారం'లోని అశాంతి, ఆకలి, కన్నీరు, చిచ్చూ అన్నీ నమిలి మింగినవాడు. అతడేది చెప్పినా ముందో శతాబ్దంకి ప్రయోజనకరంగా వుండేలా చెప్తాడు. వ్రాశినా అంతే!

అతని వ్రాతలు పిచ్చివ్రాతలనీ, అతణ్ణి ఓ'పిచ్చిబాబు' అనీ అంటుందీ గుడ్డిలోకం! అనదూ మరి!

నిజమే 'శ'—చెప్పినట్టూ ఈ కాకులమూక లోకాన్ని దూరంగా వుంచగలిగే ప్రదేశానికి పోవాలి. వెళ్తేమాత్రం, ఆకులాన్ని లోకంతోపాటు మోసుకపోతుందిగా నా హృదయం!

'శ'—వున్నరోజుల్లో అయితే సినిమా నెపంతో రాత్రి సగానికి పైగా గడిపివేయ గలిగేవాణ్ణి.

'సినిమాకు నిత్యమూ వెళ్లే మిమ్మల్ని ఏమనాలో తెలియకుండా వుంది!' అంటుంది నోరున్నలోకం!

'అవును! తెలీసు ఏమీ!' అని మాసమాధానం!

రాత్రుల్లు 'శ'—ప్రక్కనే వుండేవాడు.

బాధపడ్తున్న పాత్రల్నిచూసి అభినందిస్తాడు.

'నాకలాంటి మిత్రులంటే సరదా!' అంటాడు సినిమా చూస్తూ.

కాళ్ళొడ్డున 'సోఫాలో' తలకి తలఆనించి పడుకుంటే తన్మయులమేవారం. భగ్నహృద్వీణలు రెండూ పరస్పరంగా శృతికలుపుకుంటూ అనేక 'రాగాలు' ఆలాపన చేశేవి. అపరతంత్రతలో పడ్డామూ తనువులు రెండూ ప్రాకృతానికొచ్చేసరికి చుక్కలు బిక్కమోహం వేశేవి!

ఆసమయంలో అతడు నన్ను మరిపించి, నాచే అనేకం మాటాడించేవాడు.

'ఏమండీ 'ర'——! మీకు మంచిజ్ఞాపకశక్తివుంది. నాకేమయినా పాతకథలు చెప్పరూ!' అని కోరేవాడు.

అతనికి తన్నుగూర్చిన పాతవిషయాలు నేను చెప్తూండగ వినడమంటే సరదా!

చెప్తూంటే ప్రతీమాటకు 'మీరెంతటి హృదయం కలవారండీ!' అని పొగడేవాడు.

నాకదే కాస్త అసహ్యంగా వుండని అనేవాణ్ణి.

ఆనందంగా రాత్రుల్లు గడపటంలో సహాయపడ్డాడు 'శ'——కొన్నాళ్ళలో పగలు రాత్రిగానూ, రాత్రి పగలుగానూ మార్చేయగలిగాం అన్నమాట!

పగలు పదిగంటలతోనే లేవడం. కాఫీ. భోజనం. మళ్ళీనిద్ర. దీపాల్తో వెలగడం అయ్యర్ హోటేల్లో.

రోజ్ దోసె; గరమ్‌చా కలిసిపోతుంది తనతప్పు ఒప్పుకుంటూ! 'కప్పు'చా అయాక 'పఫ్' సిగరెట్టు వుండాలిగా! తుమాంషాద్!

సినిమాహాలు. తెరమీద బొమ్మలు. మేమూ బొమ్మలమే- న్యూథియేటర్సు చిత్రాలయితే. అందులో 'బారువా' వచ్చేడంటే మరిన్నూ. 'జమున' సీరియస్ ముఖం; 'బారువా' జీవంలేనినవ్వు పనిచేస్తుంది లోపల. మాటలతో శాంతి పొందాలంటే మాతోపాటు రాత్రికీ జాగరణ జరిగిందన్నమాటే!

ఆమధ్య 'మంజిల్' చూశాం. అందులో 'పృధ్వీరాజ్' మరచిపోలేం! మాటాడుతూ వెళ్తూంటే ఈ రోడ్డు యిలా ఎంతపొడిగినా మంచిదనిపించింది. కాని రైల్వే స్టేషను అడ్డొచ్చింది. ఆరాత్రి అక్కడే. 'పార్సెల్ క్యారియర్' మాపాన్పు! అప్పుడేవచ్చిన 'గూడ్స్' వదిలేస్తున్న కిరిసనాయల్ ఖాళీడబ్బాల 'గడగడ' బ్యాక్ గ్రౌండు!

తెల్లవారున వస్తూంటే ఓమిత్రుడు అడిగాడు——మిత్రుడేనా అని!

'మే'——దగ్గర్నుండేనా? కుర్రాళ్లు మరి!'—నవ్వుతున్నాడు. అంతవరకు 'మే'— అంటే ఎవరో నాకుగానీ మిత్రుడు 'శ'-కిగాని తెలీదు. అప్పుడు తెలిసింది కుర్రాళ్ళందరినీ తన తీక్షణ వీక్షణ బద్ధులుగాచేసి అక్కడికి తనదగ్గరకు రప్పించుకునే అమ్మాయి ఒకతె వుండని.

అర్ధం గాకుండానే 'శ'- అన్నాడు, 'ఏబ్బే! ఏమీలేదండీ! పూర్వపుసరదా పోయింది' అని. మరేం అనుకున్నాడో!

ఆవేళ ఆప్రసంగం వచ్చినా మరట్టే గొడవ లేకుండానే గతించిపోయింది.

అడుగుదామనే ఊరుకున్నారు పులీ, పిల్లానూ.

తరువాత సందర్భవశాత్తు నేనె చెప్పాను, "'శ'- కోరడంచేత వ ళ్ళింటికి వెళ్లానని" అబద్ధం!

మళ్ళీవారం కాలేసు ఆవా 'జిందగీ' చూశాం. అందుల 'జమున' యమునాతరంగిణి! ఆవె కళ్ళలో, హృదయంలో, నడకలో

ఆపాశాన్ని యిద్దరం విడవకుండా 'సోఫా'లో చేరబడ్డాం.

భోజనం చేయిలేదన్నమా వీడిపోయే అప్పుడు తెలిసింది. 'జమున' తను లోకంతోపాటు మా 'ఆకల్ని' మింగేసింది.

విసుగుతూ తలుపు తీశాడు పి పులి.

'టైమెంతయిందిరా!'

'పన్నెండున్నర!'

నిజానికి నాకూ తెలుసుకోవ లనివుంది. అయినా అలా చెప్తే సెకెండు షోకో వెళ్లానని పూరకు టాడనుకున్నాను- అదే నా ప్రయత్నంగూడ.

'అబద్ధం దాగుతుందీ!' అనేలా రెండుగంటలు కొట్టాడు దివాణం వాడు. మూడోదికూడ కొట్టాడేమో! నా బుర్రలో ప్రతిధ్వనిస్తూంది!- లేకపోతే వాడికొంప మునిగి పోతుందీ !

ఆచీకటిలోనైనా పిల్లపులి ముఖం చూచానా, ఈనాటి దాక- కాదు ఈ జన్మలోకూడ మరచిపోలేను !

'ఇది నేను మరచిపోతానూ !' అనేలా చూచాడు.

మర్నాడు కొద్దిగా రాద్ధాంతమే జరిగింది.

'ఏంరా ! అబ్బాయీ ! నీకు రాత్రి సంచారం ఏంటి? మధ్య మరీ లావవుతూందే! ఈ'శ'—ఎవడ్రా శనిలాగ నీకు దాపరించాడు. పాడయిపోయే కాలం దగ్గరయిందా ఏం?' పులి గాండ్రుమంది.

వాళ్ళహృదయాల్లో కల్మషాన్ని నామీద తాంబూలం తుంపరలతో వర్షింపచేశారు. 'ఇంతే గదా!' అనుకున్నాను.

లోకం ఎన్నివిధాల అనుకున్నా, నాకు ఆనందం, హృదయానికి సంతృప్తినిచ్చింది రాత్రిసమయమే! మిత్రుడు 'శ'—యే !

సూర్యోదయంకన్న సూర్యాస్తమయంలో ఆనందం ఎక్కువగా అగుబడ్డది ఆరోజుల్లో.

ఆరోజుల్లో మేము లెక్కించిన చుక్కలు- వెక్కిరించిన లోకంకాకులు, ఎన్నో! అందువలన నేను 'శ'-కి యావజ్జీవం కృతజ్ఞుడ్ని.

అప్పుడప్పుడు అనేవాడు 'మాలో యింకా అగ్ని చల్లారలేదు' అని.

'అది కాదండీ! మాకా ప్రతిబింబము కనపర్చాలనీ, కళ్ళలో నీళ్లు నిలుస్తుంటాయి!' అనేవాడ్ని.

'నాకోసమే!' అనేది అతని ఆదరపూర్వక ప్రశ్న.

అతడు వెళ్ళిపోయాడు, వెళ్ళిపోతూ చెప్పాడు.

చాల విచిత్రంగా విడిపోయాం. అనుమానంగానే వుండెను ఎప్పుడు వస్తుందో ఎడబాటు. కాని కాకూడదని అనుకునేదాన్ని వేగంగా సమకూర్చటంలో వుందిగదూ కాలంకి నేర్పు ! ఆఖరుకి ముఖమైనా చూడకుండా, 'శలవు' అయినా పుచ్చుకోకుండా విడిపోయాం.

ఎందుకొచ్చిందంటే, ఏంచెప్పలేను!

మేము ఎప్పుడు కలిసినా అంతే; విడినా అంతే !

అంతే అయింది. అంతకన్న అధికం తెలీదు ! ఇప్పుడు తెలుస్తూంది మళ్లా. హృదయానికి కావలసినంత 'ఛాన్సు' పాతగోతులు వెతుక్కునేందుకి. నే నేంచేయను? అనేక ప్రయత్నాలు చేస్తున్నాను.

మిత్రుడు 'రావ్' ముఖం చూచినప్పుడల్లా నవ్వకుండా లేను. అతని ముఖంలో అంత శాంతం, నైర్మల్యం వుండెను. అతన్ని చూద్దామంటే భయపడుతున్నై నాకళ్ళు.

'చందర్' అంటారు.-'మీరూ,, 'శ'- యేనండీ నిజమైన భావకులు, హృదయంకలవారు' అని.

అందుకే కాబోలు అనుకున్నా.

అతనెంత ఆతురపడ్డాగానీ ఆనంద పరచలేక పోయాను, ఆమధ్యరచనల్లో, మాటల్లో.

'శ'- చెప్పినట్టు హృదయవిశ్రాంతి కావాలి. ఆనందపరచే వాతావరణం ఏర్పడాలి. హృదయాన్ని దోచుకపోయే భావలోలత్వం కావాలి. చెక్కలైన హృదయానికి ప్రక్కగా అనుకోగలిగే మరో భగ్నహృదయం కావాలి.

ఎక్కడుంటా యివన్నీ !

వెతికాను లైబ్రరీలు. వెళ్లాను కాల్వగట్టు సోఫామీదకి, స్టేషనుకి, సినిమాహాలుకి, కడకు శాంతిగృహానికి.

కాని ఒకటి కల్గించే సాధనం తక్కినివాట్ని మరిపిస్తూందా! ఊహు! రెట్టింపుచేస్తూంది.

టాల్‌స్టాయ్ 'డెవిల్' చదువుతున్నాను. అది నాల్గోమారు. ఆవేళ మళ్ళీ ఆరంభించాను, నాయకుడు మళ్ళీ 'డెవిల్' వల్లో పడడం ఆరంభం.

'అన్నయ్యా!' ఎవరో పిలిచారు.

నేను పలికాను.

'అన్నయ్యలేడూ? వస్తే చెప్పు;

నాన్న చనిపోయారిప్పుడే ఓమారు వచ్చి చూచి పోవచ్చు.'

వింటూన్న విచారం కనబర్చాల్సిన నాహృదయం మరెదో ఆలోచిస్తూ లోలోపల గంతులేస్తూంది.

శీతారామయ్యమామ చచ్చిపోయాడు. నేనూ వెళ్లాను. శ్మశానం చూడ్డమంటే కుతూహలంగా వుండెను.

నిజానికి శ్మశానం కాస్త పరికించి చూడాలంటే యిదే తొలిసారి.

అదివరకు 'అమ్మ' చనిపోయినప్పుడు చిన్నవాణ్ణి. అమ్మను మింగేసిన భయంకర భూతం అనే నా దృష్టిలో.

తరువాత 'శాంతి' మరణానికైనా అది నాకొక అశాంత మందిరంలా అనిపించింది.

నేనూ వస్తానని రవణ బావతో బయలుదేరాను. తంతు అంతా పూర్తిచేసి మామయ్యను తీసుక వెళ్ళేసరికి నాలుగు గంటలు కావచ్చింది.

శ్మశానంలో కాలు పెట్టాం. అంతవరకు అవకాశంలేకుండా, ఏదో పనిచేస్తూ అలసిపోయిన నాశరీరం ఆచెంతనే ఓ సమాధి వుంటే దానిపైన కూల బడ్డాడి.

కొన్ని నిమషాల్లో ఏదో జ్ఞప్తికి రావడంతో నాలుగు వైపులా చూచాను.

ఎంత శాంతయుతమైన దీ ప్రదేశం!

తనశాంతికి, ఓర్మికి చిహ్నాలు ఆమొండి ప్రహరిగోడలుకావు!

ప్రదేశమందంతటా, నిశ్శబ్దతా, గంభీరతా ఆవరించియున్నది.

చిన్నచిన్న మొక్కలు తలలూపుతూ, పెద్దచెట్లు చేతులెగరేస్తూ ఆనందాన్ని సూచిస్తున్నాయి.

మధ్యలో ఆ పెద్ద మఱ్ఱిచెట్టు. ఎంతటి విశాలహృదయం! ఆక్రింద చల్లటినీడలో అనేకజీవులు అమృతాన్ని త్రాగుతున్నాయి. కొమ్మల్లో పక్షులు శాంత సంగీతాల్ని వినిపిస్తున్నాయి.

సఖ్యత వీడని వేపచెట్టు ఎంత ఎత్తుగా పెరిగినా, అభిమానంతో ఎలాచూస్తూందో నాలుగు వైపులా!

చక్కటిగాలి! చల్లటిగాలి! జీవంపోసేగాలి! లోకంలో ఎక్కడా వెతుకుతే కనరానిగాలి! ఇక్కడిలా గంతులేస్తూందేం!

ఎందరెందరు జీవులు ఆగంభీర స్థలాల్లో గాఢనిద్రలు పోతున్నారో! ఎందరెందరు పిల్లలు, పెద్దలు, యవ్వనసౌరభ్యంలో క్రిక్కిరిసిన ప్రేమకుసుమాలు ఆవిశాలహృదయంలో గంభీరత చెందియున్నారో!

అందర్నీ జోగొట్టవద్దూ!
జోలూపాడవద్దూ మరి!

అది 'శాంతి' బూదిని ప్రవేశించిన ప్రదేశం! ఈ ఒక్కటితప్ప యితరమేమియూ లేదుకదా.నాకు ఆ ప్రకృతిబాలను స్మరింపచేయగలిగేది! ఆమె పవిత్ర హృదయాన్ని చూపేది!

అదిగో! అదివ్యమోహనాకార ప్రతిబింబము. కనులకు కట్టినట్లుంది! అబ్బ! తీయని బాధ!

క్షణకాలం నన్ను నేను మరచాను, లోకంమూ టడగాలీ!

అశాంతవాతావరణంతో కూడియున్న ఆశాంతిమయ ప్రదేశాన్నిచూస్తు, ఆనందంలో అమరలోకాన్ని వీక్షుస్తున్నా, నా అంతర్నేత్రాలు!

నేను కూర్చున్న సమాధి చూచాను.

దివ్యసౌందర్యాన్ని ఒలికిస్తుంది. అనంతసౌందర్యంతో అలరుతూ, అమరకాంతల ధిక్కరించే అబల చిరునవ్వులా? చుట్టూ ఆగంటలు! ఆమె పవిత్ర హృదయాంతరంగమా మధ్య నా కుసుమచయ నగిషీ!

ఆఁ! ఏమి టది!

ప్రేమగీతం; స్మృతి పూర్వకం.

'దివ్యతరంగిణీ తరంగ
హృదయాంతరంగ ప్రేమ
తరంగాల నూయలాడించిన
తురణీ! నవపల్లవకోమల తనూధారిణీ!
అస్మదీయ అవసాన వేళవరకు
భవత్ హృదయమే కనిపించు
ఆనంద మనిపించు, లోకమును
మరిపించి.........'

అని వుంది.

ఒక్కపెట్టున నవ్వాను. అది సామాన్యమైనదిగాదు, లోపలి నుండి, పెద్ద కెరటంలా తిరుగుళ్ళు

పడి బయటపడింది. దిక్కులు ప్రతిధ్వనించాయి.

తర్వాత హృదయంలో కలిగిన విశ్రాంతి, తేలిక ఎలా ఫీలయ్యాను హాయ్!

మళ్లా ప్రాకృతంలో పడేను. అప్పటి కప్పుడే 'మామయ్య' తన 'అంత్యాసన మధిష్ఠించినాడు' దాంతో సరి! మామయ్య మాయమై పోతాడు. అప్పుడే దివ్య తేజస్సుతో అగ్నిశిఖలు నలుమూలలా ఆదరణతో వెళ్తున్నై.

'ధన్యుడు మామయ్య!'

ఆ పైన వారితోపాటు వచ్చేశాను. హృదయంలో కారణం తెలీక ఆనందం కొట్లాడింది.

ఆనాటి శ్మశానభూమి సందర్శనం వల్ల కాదుగదా!

మర్నాడు సాయంప్రొద్దున వెళ్లాను మళ్ళీ.

కుంకుమచీర కట్టుకుని సంధ్యాదేవి శాంతసంగీతాన్ని పాడ్తూవుంటే, ప్రకృతి పారవశ్యంలో పక్షుల చిరుగంటల్లో, సంపంగి నవ్వుల్లో నాట్యంచేస్తుంది ఆగకుండా, చందుర్ని ఆహ్వానిస్తూ హారతుల్ని అర్పిస్తుంది ఆత్మ.

ఏదీ ఆ సమాధి

ఎవ రతడు!

సాయంచీకటిలో కూడ కళ్ళకి ఆనల్లబిళ్ళలజోడు. గుండీలు లేక ఎందుగుండేను చూపే చింకి సిల్కుషర్టు. కాలుకి తగిలించి వాచీని కనబరుస్తుండే చాలీచాలని చారల పరాయి. మరుగుపడని తేజస్సును గుప్తంగా కనబర్చే ముఖవర్చస్సు. చేతిలో కలం, కాగితాలు. తలెత్తకుండా ఏమిటో వ్రాస్తున్నాడు.

దగ్గరగా వెళ్లాను.

'ఏంచేస్తున్నారు యిక్కడ!'

'ప్రియురాలి స్మృతి; ఆత్మసంతృప్తి! హృదయపరితాపాన్ని ఈగీతాల్లో యిముడ్చుతున్నాను.'

'ప్రయోజనం?'

'నాకు సంతృప్తి! లోకానికి అనందం! ఆమెకు స్మృతి!'

'మీగీతికల్ని వినగలనా!'

'గలుస్తే నాహృదయగీతాన్నే వినిపిస్తాను.'

'గ్రహించాను! మీరూ గ్రహించి, అనుగ్రహిస్తే ధన్యుణ్ణి!'

'తప్పకుండా! ఆనందంతో! ఇది వరకు ఒకడ్నీ, యిప్పుడు యిద్దరం! రండి!'

'ఎన్నాళ్ళయిం దీ నివాసం?'

'ఈజీవితంలోని సగం. నేటి వరకు నన్ను శాంతియుతుణ్ణిచేస్తూ, జీవింపచేస్తూ, తనూ నాతో లోకానికి ఎరుకపడేలా చేస్తూంది ఈసమాధి.

'నాహృదయశాంతిని దోచుకుని దాచుకున్న సమాధి అదిగోవుంది అక్కడ! ఇన్నాళ్లూ దూరాన్నుండే నన్ను పీడించింది. యిప్పుడు దగ్గరయాక ఆనందపరుస్తూంది!'

'అదే రహస్యం! తెలియరాని సత్యం! శ్మశానవాసంలో! నేటి నుండి మనం యిద్దరమూ శ్మశానువాసులం!'

'నేను శ్మశానవాసిని' అని మర్నాడేలేఖ వ్రాశాను మిత్రుడు 'శ'—కి.


## ఆలసించిన దొరకని హాస్యగ్రంథాలు

5 అణాల పోస్టుబిళ్లలు పంపితే

1. పెళ్లాన్ని ఎలాపిలవడం 2. అనుమానాలు ఆయన - ఆవిడ, 3. ధ్రువ, 4. చింకిజోడు, 5. తాళంచెవి తగాదా.

అనే ఐదు కడుపుబ్బ నవ్వించు హాస్యగ్రంథాలు పోస్టేజి మేమే భరించి మీకు పంపిస్తాము.

—నేడే పంపించండి—

ఆంధ్రభూమి బుక్కుడిపో, వేపేరి పోస్టు, మద్రాసు.